శ్రీ లక్ష్మీగణపతి హోమము నెలకు ఒకసారి రు. 316/-లు

శరన్నవరాత్రులలో శాశ్వత అలంకార సేవ ఒక రోజుకు రు. 6000/-లు

ఒక గోవు సంరక్షణకు నెలకు రు. 1000/-లు

వేద పాఠశాల యందు ఒక విద్యార్థికి నెలకు భోజనం మరియు విద్యాభ్యాసం రు. 2001/-లు

వేద పాఠశాల యందు ఒక విద్యార్థికి సంవత్సరమునకు భోజనం మరియు విద్యాభ్యాసం రు. 20,000/-లు

కావున దాతలు విరాళములు ధన, వస్తు రూపేణా ఇచ్చి పై కార్యక్రమములను నిర్విఘ్నముగా జరిపించుటకు సహకరించవలసినదిగా కోరుచున్నాము. విరాళములతో పాటు తమ వివరములను ఇందు చూపిన నమూనాలో మేనేజర్ శ్రీ అంబాసత్రమునకు పంపగలరు.

గురుసేవాధురీణ
పద్మశ్రీ **డా॥ వి.ఆర్. గౌరీ శంకర్**
అడ్మినిస్ట్రేటర్,
శ్రీ శారదా పీఠం, శృంగేరి

**నేండ్రగంటి కృష్ణ మోహన్**
ధర్మాధికారి - శ్రీ అంబాసత్రం

**గమనిక :** మీరు కోరిన ప్రకారం అన్నదానం జరుపబడును.
వారం రోజుల ముందు లేఖ ద్వారా తెలుపబడును.

---

**వివరములకై :**
**మేనేజర్, శ్రీ అంబా సత్రం, భద్రాచలం సెల్ : 9849606386**

**శ్రీ అలివేలుమంగ సర్వయ్య ఛారిటబుల్ ట్రస్ట్ & శ్రీ చక్ర సిమెంట్, హైద్రాబాద్ వారి సౌజన్యంతో....**

శ్రీరస్తు    శుభమస్తు    అవిఘ్నమస్తు







## శ్రీశ్రీశ్రీ శృంగేరి జగద్గురు మహాసంస్థానం
వారి నిర్వాహణలో
## శ్రీ పమిడిఘంటం వెంకటరమణ హరిదాస నిరతాన్నదాన
# శ్రీ అంబా సత్రం - భద్రాచలం
స్థాపితం : 1877

## విజ్ఞప్తి

## భద్రాచల క్షేత్ర మహిమ



పర్వత రాజైన మేరుతనయుడైన భద్రుడు రామ సందర్శనాపేక్షచే దండకారణ్యంలో గౌతమీతీరాన భీకర తపస్సును ఆచరించినాడు. ఆ తపస్సునుండి అగ్నిజనించి దేవలోకం వరకు వ్యాపించినది. దానితో దేవతలందరు శ్రీమన్నారాయణుని ప్రార్థించగా, లోకరక్షణార్థం వాయువేగంతో శేషకము నుండి లేచి సవ్యాపసవ్యముగా శంఖచక్రాలను ధరించి, భద్రుడు ధ్యానించు ప్రదేశమున శ్రీరామరూపంతో భద్రునికి ప్రత్యక్షమై, అతని కోరిక మేరకు చతుర్భుజముతో, వామాంకమున సీతతో, వామపార్శ్యమున లక్ష్మణునితో వెలిశాడు. భద్రుడు అచలుడు (పర్వతం) కనుక ఈ ప్రాంతం భద్రాచల క్షేత్రంగా ప్రసిద్ధి చెందినది.

అంబాసత్రమహిమ యావత్ భారతదేశం నలుమూలల వ్యాపించి అన్ని ప్రాంతముల నుండి భక్తులు విచ్చేసి సందర్శించుచున్నారు.



ఇటీవల గుంటూరు వాస్తవ్యులు శ్రీ పోలిశెట్టి శ్రీహరిప్రసాదరావు గారు, శ్రీ పోలిశెట్టి సోమసుందరం & నాగరత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సుమారు ఒక కోటి యాబది లక్షల వ్యయంతో అద్భుతంగా 18 గదుల అతిథి గృహ సముదాయంను అంబా సత్రమునకు ఎదురుగా నిర్మించి కైంకర్యము చేసినారు. దీనిని శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ స్వామి వారు ది. 08. 01. 2013న వారి కరక మలములచే ప్రారంభించినారు.

## శ్రీ అంబా సన్నిధి యందు జరుగు ఉత్సవములు

ప్రతి పౌర్ణమి నాడు సాయంత్రం సామూహిక కుంకుమార్చనలు, ప్రతి బహుళ చతుర్దశినాడు చండీహోమము, వైశాఖ పౌర్ణమి రోజున స్థానిక మాతృమండలివారి ఆధ్వర్యంలో ముత్తయిదువులచే సామూహిక కుంకుమార్చనలు, శ్రీదేవి శరన్నవరాత్రులలో ప్రతిరోజు ప్రత్యేక అలంకార మరియు విశేష అర్చనలు శివాలయము నందు ప్రతి మాస శివరాత్రి నాడు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, వేద విద్యార్థులచే మహాలింగార్చన ప్రతి బహుళ చవితి రోజున శ్రీ లక్ష్మీ గణపతిహోమం, కార్తికమాసంలో విశేషముగా, రుద్రాభిషేకములు, అన్నాభిషేకం, భస్మాభిషేకం, లక్ష బిల్వార్చనలు జరుగును. మహాశివరాత్రి రోజు శివకళ్యాణ మహోత్సవము జరుగును. ఏకాదశ రుద్రాభిషేక నిర్వాహక మండలి వారి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు కూడా జరుపబడుచున్నవి. ఇవియే కాక శ్రీశ్రీశ్రీ అవధూతేంద్ర సరస్వతి భజన బృందములచే హరేరామ నామ సంకీర్తన సస్తాహము. మాఘమాసమునందు శ్రీరామ భక్త సమజము నాంపల్లి, హైదరాబాద్ వారి రామకోటి సమర్పణ ప్రభాత సేవ, సవళింపు సేవ మరియు ఇంకా భక్త బృందములచే భక్తి పూర్వ విశేష కార్యక్రమములు వైభవముగా జరుగుచున్నవి.



**వేద పాఠశాల :** ప్రస్తుతము వేదపాఠశాలలో సుమారు 60మంది విద్యార్థులు కృష్ణ, శుక్ల యుజుర్వేదములు - స్మార్తమును అభ్యసించు చున్నారు. భారతీయతకు మూలమైన వేద విద్యాభివృద్ధికి శ్రీ అలివేలుమంగ సర్వయ్య ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా శ్రీ అంబాసత్రము నందు కృషి జరుగుచున్నది. ఇంకనూ అభివృద్ధి చేయుటకు వదాన్య దాతల యొక్క సహకారం కోరుచున్నాము



**గో సంరక్షణ:**
గావో యజ్ఞస్వహి ఫలం
గోషు యజ్ఞః ప్రతిష్ఠితః
గావో భవష్యం భూతంచ
గోషు యజ్ఞాః ప్రతిష్ఠితః



గోవు సర్వదేవతా స్వరూపం. అన్ని యజ్ఞముల ఫలం గోమాత అనుగ్రహమే. యజ్ఞ స్వరూపము గోమాతయే. భూత భవిష్యత్తు కాలములు ఆ గోమాత స్వరూపములే. గోవులను ఆరాధిస్తే అన్ని యజ్ఞములను నిర్వర్తించినట్లే. ప్రస్తుతము సత్రము నందు 12 గోవులు కలవు. హిందూ సంస్కృతిలో గోమాత స్థానం పవిత్రమైనది. సర్వ వేద, ధర్మముల స్వరూపమే గోవు. ఇట్టి గోవులను రక్షించుట ప్రతి హిందు ధర్మం. గోసంరక్షణకు విరివిగా విరాళములు ఇచ్చి సకల ఐశ్వర్యములును, పుణ్యఫలమును పొందండి.

# శ్రీ అంబా సత్రం విశిష్టత



**శ్రీ పమిడిఘంటం వెంకటరమణ హరిదాసు** గారు భద్రాచలం క్షేత్రములో భక్తుల సౌకర్యార్ధమై 1877 సంవత్సరములో నిరతాన్నదాన సత్రమును ప్రారంభించినారు. వారు రామభక్తులుగానే కాక యోగిగా, సిద్ధ పురుషులుగా, శ్రీ చక్రార్చకుడిగా, ప్రసిద్ధికెక్కిన వారు. వారి జీవితకాలంలో ఒకానొక శ్రీరామనవమికి అన్ని ఏర్పాట్లు ఉన్నప్పటికీ వంటబ్రాహ్మణులు మాత్రం రాలేదు. అందరూ ఆందోళన చెందినప్పటికే దాసుగారు మాత్రం నిబ్బరంగానే ఉన్నారు. ఇంతలో ఇద్దరు అపరిచిత వ్యక్తులు వచ్చి భయపడకండి మేము వంటచేసి పెడతాము అని చెప్పి, నేడు సత్రములో **"రామలక్ష్మణుల గుండిగలు"** గా పిలువబడే గుండిగలలో అన్ని పదార్ధములు వండి సిద్దము చేసి మీ ఏర్పాట్లు మీరు చేసుకోండి అని వెళ్ళి తిరిగి రాలేదు. వారే రామదాసును బంధవిముక్తుడిని చేసిన విధంగా ఇచ్చట కూడా భక్తులను ఆదుకున్న రామ లక్ష్మణులు అని నమ్మకం. ఇంకొక సందర్భంలో గోదావరి నీటిని అమ్మవారి దయ వలన నెయ్యిగా వడ్డించిన కథనం కూడా ఉన్నది. ఆ రోజులలో దాసుగారికి రాత్రివేళలో సత్రం ప్రాంగణములో అమ్మవారి కాలిగజ్జల చప్పుడు వినిపించేదట.




ఇచ్చట ప్రధానదేవత శ్రీబాలా త్రిపురసుందరీదేవి, దాసుగారు అమ్మ వారిని **"అంబా"** అని పిలిచేవారట. అప్పటి నుండి ఈ సత్రము **"అంబా సత్రము"** గా పేరుగాంచింది. హన్మకొండ వాస్తవ్యులు శ్రీ తుంగతుర్తి నరసింహారావు గారి తల్లికి రాముల వారు కలలో కనపడి 4000 ఎకరాల

**5,116/-రూ.** చెల్లించిన వారిని పోషకులుగా పరిగణించి వారి కోరిక మేరకు సంవత్సరములో 30రోజులు ఒక యాత్రికునికి అన్నదానము చేయబడును

**3,000/-రూ.** చెల్లించిన వారికి ఒక సంవత్సరములో జరుగు 12 చండీహోమములలో వారి గోత్రనామాలతో పూజ జరుపబడును.

**1,516/-రూ.** చెల్లించిన వారిని దాతగా పరిగణించి వారి కోరిక మేరకు సంవత్సరములో ఒక్కరోజు 5గురు యాత్రికులకు అన్నదానము చేయబడును.



**25,116/-రూ.** చెల్లించిన దాతకు గాని, వారు పంపిన భక్తులకు గాని సంవత్సరములు పైన తెలిపిన భారతీతీర్ధ అతిథి గృహములో 4 రోజులు,

**10,116/-రూ.** చెల్లించిన వారలకు 3 రోజులునూ,

**5,116/-రూ.** చెల్లించిన వారలకు 2 రోజులు ఉచితముగా బస ఏర్పాటు చేయబడును. ఇది శ్రీరామనవమి, ముక్కోటి ఏకాదశి పర్వదినములలో వర్తించదు.

**శ్రీరామ కోటి స్థూపము నందు ఇప్పటికే 56 కోట్ల లిఖిత రామనామ ప్రతులను భక్తులు నిక్షిప్తము చేసినారు.**

## సత్రము నందు వివిధ రుసుములు

**భక్తులు ఈ క్రింద చూపిన పథకములలో భాగస్థులగుటకు అవకాశం కలదు.**

**శ్రీ బాలాత్రిపుర సుందరి అమ్మవారికి నిత్యపూజ**

**నెలకు రు. 300/-లు**

**శివాలయము నందు నిత్యాభిషేకము నెలకు రు. 300/-లు**


**చండీహోమము నెలకు ఒకసారి రు. 316/-లు**

## అన్నదానము

**శ్లో॥ కాశ్యాం ద్విజానాం సాహస్రం భోజయిత్వాతు యత్పలమ్**
**తత్ఫలం భద్రశిఖరే ద్విజస్యైకస్య భోజనాత్ (బ్రహ్మపురాణం)**

దానములన్నింటిలో అన్నదానము ఉత్కృష్టమైనది. కాశీ క్షేత్రంలో వెయ్యిమంది భక్తులకు అన్నదానం చేస్తే కలుగు ఫలితం భద్రాచలంలో ఒక భక్తునికి అన్నదానం చేసినందువలన కలుగుతుంది.

**ప్రతి ఒక్కరు తమ సంపాదనలో కొంత భాగాన్ని దానధర్మమునకు వినియోగించి ఇహంలో కీర్తిని పరంలో మోక్షము పొందాలని మన సంస్కృతి సాంప్రదాయాలు శాసిస్తున్నాయి. ఉదార స్వభావులైన దాతలు స్వయంగా, మరియు వారి యొక్క బంధుమిత్రుల ద్వారా శాశ్వత అన్నదాన మునకు సహకరించి విశిష్టమైన ఫలాన్ని పొందగోరుచున్నాము.**



**శాశ్వత అన్నదాతలు (మహారాజ పోషకులు) రాజ పోషకులు మరియు పోషకుల పేర్లు సత్రం నోటీసు బోర్డు నందు లిఖింపబడును.**

**25,116/-రూ.** కాని అంతకుమించి గాని చెల్లించిన వారిని మహారాజ పోషకులుగా పరిగణించి ప్రతీరోజు ఒక యాత్రికునికి అన్నదానం చేయబడును.

**10,116/-రూ.** చెల్లించిన వారిని రాజపోషకులుగా పరిగణించి వారి కోరిక మేరకు సంవత్సరములో 60రోజులు ఒక యాత్రికునికి అన్నదానము చేయబడును.

## భద్రాచలం యావద్భారత దేశంలో సుప్రసిద్ధమైన శ్రీరామ దివ్యక్షేత్రం

భూమిని ఈ సత్రమునకు దానము ఇవ్వమని చెప్పగా, మరునాడు వారు 4000 ఎకరాలు 4-12-1919వ సం॥రంలో విల్లురాసి శ్రీ అంబా సత్రము పేరిట దానము చేసినారు.






ఈ సత్రమునందు **శ్రీ బాలా త్రిపుర సుందరీ అమ్మవారి పీఠము,** ప్రముఖ రామ భక్తాగ్రేసరులు, వాగ్గేయకారులు అయి మోక్షము పొందిన వరదరామదాసుగారు పూజించిన శ్రీరామపంచాయతనము నిత్యము పూజింపబడుచున్నవి. ఈ ప్రాంగణములో శివ పంచాయతన దేవాలయం, ప్రసన్నాంజనేయస్వామి, నవగ్రహ దేవాలయములు కూడా కలవు. 1994 సం॥లో శ్రీ దాసుగారి వంశీకులైన శ్రీ జస్టిస్ పమిడిఘంటం కోదండరామయ్యగారి అభ్యర్ధనమేరకు శ్రీ అంబాసత్రము నిర్వహణ బాధ్యతను శ్రీశ్రీశ్రీ శృంగేరి జగద్గురు మహాసంస్థానం వారికి బదిలీ చేసినారు అప్పటి నుండి **శ్రీ శృంగేరీ జగద్గురు మహాసంస్థానం** వారి నిర్వాహణలో ఉన్నది. ఇదివరలో ఉన్న సత్రం, భవనము జీర్ణావస్థకు చేరినందున శ్రీ అలివేలు మంగ సర్వయ్య ఛారిటబుల్ ట్రస్ట్, హైద్రాబాద్ వారి సహకారంతో నూతన సత్రభవనం, కళ్యాణ మండపము వేదస్మార్త పాఠశాల, అమ్మవారికి నూతన దేవాలయము, రామకోటి స్థూపము (వేదస్థూపము) పూర్తి వసతులలో నిర్మంచబడినవి.



ఈ దేవాలయము నందు ది. 09.01-2013న శ్రీశ్రీశ్రీ జగద్గురు భారతీతీర్థ మహాస్వామి వారు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి పంచలోహ విగ్రహ ప్రతిష్ఠ మరియు కుంభాభిషేకము చేసినారు. ఈ సత్రము నందు వేదస్మార్త పాఠశాల, గోశాల నిర్వహించ బడుచున్నవి.